క్లుప్తంగా

మహిళలు ఆరోగ్యంగా ఉండాలి



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

తాళ్లూరు: మహిళల ఆరోగ్యంగా ఉంటే కుటుంబం మొత్తంగా ఆరోగ్యంగా ఉన్నట్లని సర్పంచ్ షేక్ వలి, ఉప సర్పంచ్ ఖాశీం సైదా అన్నారు. సోమవారం మండలంలోని రజానగరం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి రాజేష్ ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ– స్వశక్త్ పరివార్ అభినయ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్క మహిళ స్క్రీనింగ్ ద్వారా చేసే పరీక్షలు ఉపయోగించుకోవాలని కోరారు. బాల్య వివాహాలను అరికట్టాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. సూపర్‌వైజర్ రవి, హస్పిటల్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు వివరాల తనిఖీ



ఈ-పంట నమోదును పరిశీలిస్తున్న ఏఓ

పెద్దారవీడు: మండలంలోని పలు గ్రామాల్లో ఈ-పంట నమోదుపై సూపర్ చెక్ కార్యక్రమాన్ని వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ సోమవారం పరిశీలించారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు ఈ-పంట నమోదును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సహాయకులు పొరపాట్లు చేసి ఉంటే ఈ-పంట నమోదు సూపర్ చెక్‌లో సరి చేయనున్నట్లు చెప్పారు. వివరాలను రైతు సేవా కేంద్రాల్లోని నోటీసు బోర్డులో ప్రదర్శనగా ఉంచుతామన్నారు. ఆయన వెంట వీఏఏలు ఉన్నారు.



డ్రైనేజీగా మారిన సత్రం నుంచి రెడ్ల బజారుకు వెళ్లే సిమెంటు రోడ్డు



గుంతలమయంతో తటాకంలా మారిన రెడ్ల బజారు

వీధులన్నీ మురుగుమయం

కురిచేడు: మండలంలోని పొట్లపాడులో వీధులన్నీ చిన్నపాటి వర్షానికే తటాకాలుగా మారుతున్నాయి. గ్రామంలో డ్రైనేజీ సక్రమంగా లేక, ఉన్న డ్రైనేజీల్లో పూడిక చేరి నిల్వలు పేరుకుపోతున్నాయి. చిన్నపాటి వర్షానికి కూడా డ్రైనేజీల్లోని మురుగు, వర్షం నీరు కలిసి రోడ్లపై పేరకుపోయి తటాకాలను తలపిస్తున్నాయి. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో నీటి నిల్వలు గ్రామస్తులను కలవర పెడుతున్నాయి. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకునే నాథుడే లేడని గ్రామస్తులు వాపోతున్నారు. డ్రైనేజీలను ఆనుకుని కుళాయిలు ఉండటంతో పాటు నయిదిబ్బలు కూడా ఇళ్ల మధ్యే ఉండటంతో వర్షానికి ఆ నీరు కూడా తోడై రోడ్లపైకి వస్తోంది. మురుగు నీటిలో తాగునీరు పట్టుకు తాగాల్సి వస్తోందని, నీటి నిల్వలు దుర్గంధం వెదజల్లుతూ దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో గొర్రెలు, మేకల సంపద ఎక్కువగా ఉండటంతో వాటిని రోడ్లపైనే రాత్రి వేళ బస చేయిస్తుండటంతో గ్రామంలో పరిస్థితి అధ్వానంగా మారిందని గ్రామస్తులు పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో నీటి నిల్వలతో అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సిమెంటు రోడ్లు నిర్మించినా డ్రైనేజీ లేకపోవడంతో సిమెంటు రోడ్లు డ్రైనేజీలుగా మారాయని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. అధికారులు స్పందించి గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



రాములవారి గుడి వెనుక బజారులో నిలిచిన మురుగు

ఇంటింటా సీఐటీయూ మహాసభల ప్రచారం



మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షుడు కొండారెడ్డి

దర్శి: సీఐటీయూ జిల్లా 13వ మహాసభల ప్రచారాన్ని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు ఇంటింటికీ తీసుకెళ్లాలని జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ కొండారెడ్డి సూచించారు. స్థానిక సుందరయ్య భవనంలో వెల్లంపల్లి ఆంజనేయులు అధ్యక్షతన సోమవారం మహాసభల ఆహ్వాన సంఘ కమిటీ సమావేశం జరిగింది. కొండారెడ్డి మాట్లాడుతూ నవంబరు 7 నుంచి 9 వరకు మహాసభలు జరుగుతాయని, కార్మికులు, ఉద్యోగుల హక్కుల కోసం సీఐటీయూ పోరాడుతోందని ఆ పోరాటాలను ముందుకు తీసుకెళ్లేందుకు దర్శిలో జరిగే జిల్లా మహాసభల్లో కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. వేలాది మంది కార్మిక, ఉద్యోగులతో ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందన్నారు. మహాసభలు జయప్రదం చేసేందుకు ప్రజాసంఘాలతో ఆహ్వాన సంఘం ఏర్పడిందని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ మహాసభకు రైతులు, వ్యవసాయ కార్మికుల సహకారం పూర్తిగా అందిస్తామని, దర్శిలో జిల్లా స్థాయి మహాసభ మొదటిసారిగా నిర్వహిస్తున్నామని, ప్రజలందరూ తమ సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు, మండల కన్వీనర్లు చిరుపల్లి అంజయ్య, ఉప్పు నారాయణ, బోడపాటి హనుమంతురావు, రైతు సంఘ నాయకులు పంటా ఏడుకొండలు, సందు వెంకటేశ్వరరావు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేవీ పిచ్చయ్య, సీహెచ్ ఆదినారాయణ, గోగు వెంకయ్య, షేక్ కాలేబాషా పాల్గొన్నారు.

గుర్రం జాషువాకు ఘన నివాళి



జాషువాకు నివాళులర్పిస్తున్న నాయకులు

దర్శి: గుర్రం జాషువా జయంతిని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఎంపీపీ గోళ్లపాటి సుధారాణి గుర్రం జాషువా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ ధనిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ సమ సమాజంలో బడుగు బలహీన వర్గాల కోసం అసమానతలను రూపు మాపేందుకు గుర్రం జాషువా రచనలకు పట్టాభిషేకం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

కార్యక్రమంలో సంఘ సేవకులు జీవీ రత్నం, మాజీ సర్పంచ్ కోట నాగేంద్రం, రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు గర్నెపూడి ప్రేమ్‌కుమార్, రాచపూడి మోషే, దంతులూరి కోటేష్, దానమ్మ, గర్నెపూడి యాకోబ్, రాచపూడి సునీల్ కోటేష్ పాల్గొన్నారు



దొనకొండలో క్యూఆర్ కోడ్‌ను ప్రదర్శిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కురిచేడులో..

వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

కురిచేడు: రాష్ట్రంలో అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు అండగా నిలబడేందుకు డిజిటల్ బుక్ ఒక పోర్టల్ అయితే, రెండోది ఐవీఆర్ఎస్ విధానమని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ డిజిటల్ బుక్ డాట్ వీ వైఎస్ఆర్ సీపీ డాట్ కామ్ తోపాటు 040-49171718 నంబర్‌కు ఐవీఆర్ఎస్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, అన్యాయానికి గురైన వారు, కూటమి నాయకుల ద్వారా నష్టపోయిన వారు ఫిర్యాదు చేయడం ద్వారా అధికారంలోకి రాగానే, బాధితులు ఎక్కడున్నా న్యాయం జరిగేలా నాయకులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కలిసి డిజిటల్ బుక్ ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షుడు యన్నాబత్తుల వెంకట సుబ్బయ్య, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి షేక్ సైదా, జిల్లా అధికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, పంచాయతీరాజ్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు మేరువ సుబ్బారెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు పెండేల సాంబశివరావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు అంకె వెంకటేశ్వర్లు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు కొత్తమాసు సుబ్రహ్మణ్యం, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఊట్ల వెంకటేశ్వర్లు, పోతిరెడ్డి నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అంకె గోపాలకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ కోలా సంతోష్‌కుమార్, ప్రచార కమిటీ అధ్యక్షుడు ఇందూరి సుబ్బారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ జానీ, నాయకులు నుసుం ప్రతాప్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, ఇందూరి వెంకట నర్సిరెడ్డి, పోలేబోయిన పెద పెద్దయ్య, బొమ్మనబోయిన ఆంజనేయులు, సోమవరపు ఏసుబాబు, యర్రగుంట్ల మోషే, కొలూరి నర్సింహులు, నుసుం బుజ్జి, కర్నాటి రమణారెడ్డి పాల్గొన్నారు.



త్రిపురాంతకంలో..

పెద్దదోర్నాల: కార్యకర్తలకు జరిగిన అన్యాయాలపై డిజిటల్ బుక్ రికార్డులో నమోదు చేయాలని కోరుతూ వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం డిజిటల్ బుక్ పోస్టర్లను ఆవిష్కరించారు. స్థానిక శివసదనం అతిథి గృహంలో జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలతో కలిసి ఆయన పోస్టర్‌లు ఆవిష్కరించారు. నాయకులు చిట్టె వెంకటేశ్వరరెడ్డి, లాలూనాయక్, ఒంటేరు నాగేశ్వరరావు, దూదేకుల రసూల్, షేక్ పెద్దావలి, గొల్మారి రాజశేఖరరెడ్డి, మాండ్ల వెంకటేశ్వర్లు, రావిక్రింది సుబ్బారావు, పల్లా మల్లికార్జున, దొందేటి కృష్ణారెడ్డి, గుండారెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు

పుల్లలచెరువు: రెడ్‌బుక్ రాజ్యాంగంతో అన్యాయానికి గురవుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని ఆ పార్టీ మండల కన్వీనర్ దోమకాలు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పార్టీ కార్యకర్తలతో కలిసి డిజిటల్ బుక్ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ శ్రేణులకు కూటమి నాయకులు హానీ తలపెట్టే ఆంశాలు ఉంటే వెంటనే వాటిని పంపిస్తే డిజిటల్ బుక్‌లో రిజర్వ్ చేస్తారన్నారు. ఎవరికి ఎక్కడ అన్యాయం జరిగినా తెలిసిపోతుందని చెప్పారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఎల్.రాములు, మహిళా విభాగం అధ్యక్షురాలు రమణమ్మ, సర్పంచ్ వెంకటరెడ్డి, నాయకులు గడ్డం సుబ్బయ్య, కె.దినేష్ యాదవ్, చరణ్‌రెడ్డి, జక్కె వెంకటేశ్వర్లు, హరినాయక్, ఎల్.ప్రసాద్, నారు కృష్ణారెడ్డి, జి.ఆంజనేయులు, ఎ.గురవయ్య, ఖాసింవలి, కోటిరెడ్డి, నరసారెడ్డి పాల్గొన్నారు.

త్రిపురాంతకం: యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు అన్యాయానికి గురైన వైఎస్సార్ సీపీ కార్యకర్తల కోసం వైఎస్ జగనన్న ప్రవేశ పెట్టిన డిజిటల్ బుక్ పోస్టర్‌ను సోమవారం స్థానిక గ్రోమోర్ సెంటర్‌లో ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, నాయకులు సరళ, శారా, సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, లింగయ్య, సుబ్రహ్మణ్యం, కాశిరెడ్డి, వెంకటరెడ్డి, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దొనకొండ: రాష్ట్రంలో కూటమి నాయకులు చేస్తున్న అరాచకాలను ఎండగడుతూ డిజిటల్ బుక్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాకర్ల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులు, విద్యార్థులు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, ప్రజాస్వామ్యవాదులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ డిజిటల్ బుక్‌ను ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం క్యూఆర్ కోడ్‌ను ప్రదర్శించారు. రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీ గుంటు పోలయ్య, జిల్లా యాక్టివిటీ సభ్యుడు బత్తుల వెంకట సుబ్బయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షుడు ఇండ్ల శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వినుకొండ కొండలరావు, కసిబిసి నాగరాజు, ఐలూరి శ్రీనివాసరెడ్డి, రామగిరి హుస్సేన్, దుగ్గెంపూడి నాగేశ్వరరావు, షేక్ రసూల్, సయ్యద్ పాపా, గొంగటి పోలిరెడ్డి, మోడి బాలయ్య, వెంకటేశ్వరరెడ్డి, గుడిపాటి నాసరయ్య, కిన్నెర ప్రసాద్ పాల్గొన్నారు.



పుల్లలచెరువులో..



పెద్దదోర్నాలలో..

నిరక్షరాస్యత నిర్మూలనే లక్ష్యంగా పని చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో అజిత

తాళ్లూరు: నిరక్షరాస్యత నిర్మూలనే లక్ష్యంగా పని చేయాలని ఎంపీడీవో పి.అజిత, ఎంఈఓ సుబ్బయ్య కోరారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీఎం దేవరాజు అధ్యక్షతన ఉల్లాస్ అక్షర ఆంధ్ర, మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. వయోజన విద్య పర్యవేక్షకుడు వై.చౌడిరెడ్డి మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జీలో నిరక్షరాస్యులుగా ఉన్న వారికి శిక్షణ తరగతులు నిర్వహించేందుకు 10వ తరగతి చదువుకున్న వ్యక్తిని వలంటరీ టీచర్‌గా నియమిస్తున్నట్లు చెప్పారు. గ్రామ సంఘంలో సీఐఎఫ్, స్త్రీ నిధి, ఉన్నతికి సంబంధించిన రికవరీని పూర్తి స్థాయిలో చేయించి ప్రభుత్వం ఇచ్చే రుణాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు సుజాత, సీసీ మోహన్‌రావు, చిన్న కోటేష్‌బాబు, నాయకులు రమణారెడ్డి, శివనాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీడీ నిధులు వెంటనే పునరుద్ధరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న గిరిజనులు

పెద్దదోర్నాల: ఆర్టీడీ నిధులు వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ మండల పరిధిలోని పలు గిరిజన గూడేల గిరిజనులు సోమవారం తహసీల్దార్ అశోక్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమానికి ప్రతినిధిగా వ్యవహరించిన ఆర్‌వోఎఫ్ఆర్ కో ఆర్డినేటర్ మంతన్న మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత చెంచు గిరిజనులకు ఎంతో తోడ్పాటునందిస్తున్న ఆర్టీడీ సంస్థకు చెందిన నిధులు నిలిపేయటం దారుణమన్నారు. చెంచు గిరిజనులకు విద్య, వైద్యంతో పాటు పక్కా గృహాల నిర్మాణాలు చేపడుతున్న సంస్థకు నిలిపేసిన ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ నిధులు వెంటనే పునరుద్ధరించాలని కోరారు. అడవి పందుల దాడిలో మృతి చెందిన ఎంఎస్‌ఓ అంకన్న భార్యకు న్యాయం చేయాలని స్థానిక ఫారెస్ట్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. తొలుత తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.



త్రిపురాంతకం: గజవాహనంపై అమ్మవారు



పుల్లలచెరువు: సరస్వతీ దేవిగా అమ్మవారు

భక్తిశ్రద్ధలతో దేవీ నవరాత్రులు

దర్శి: విజయదశమి పండగను పురస్కరించుకుని దర్శిలో దేవీనవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సోమవారం అమ్మవార్లను పూలమాలలతో అలంకరించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం చేశారు. కనకదుర్గమ్మ తల్లి ఆలయంలో జ్ఞాన సరస్వతీ దేవిగా దర్శనం ఇచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారిని వీణతో అందంగా అలంకరించారు. సామూహిక కుంకుమ పూజ, అష్టోత్తర శతనామావలి పూజా కార్యక్రమాలు చేశారు. హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. పోలేరమ్మ ఆలయంలో అమ్మవారు జ్ఞాన సరస్వతీదేవిగా దర్శనం ఇచ్చారు. వీణ, పూలమాలలతో అందంగా అలంకరించారు. ఆలయంలో సామూహిక కుంకుమార్చన, హోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. దద్దాలమ్మ ఆలయంలో అమ్మవారు జ్ఞాన సరస్వతీదేవిగా దర్శనం ఇచ్చారు. అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు జ్ఞాన సరస్వతీదేవిగా దర్శనం ఇచ్చారు. అమ్మవారిని పూలమాలలతో అందంగా అలంకరించారు.

కురిచేడు: దేవీశరన్నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదో రోజు సోమవారం శ్రీజ్ఞానప్రసూనాంబదేవి భక్తులకు సరస్వతీదేవిగా దర్శనమిచ్చింది. భక్తులతో ఆలయ పూజారి కురిచేటి సుబ్బారావు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

యర్రగొండపాలెం: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు సోమవారం సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం శివపంచాక్షరి పారాయణం, రాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత కొప్పుకొండ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష్మీదేవి అమ్మవారు సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

పెద్దారవీడు: విజయదశమి శరన్నవరాత్రి వేడుకల సందర్భంగా మండలంలోని చట్లమిట్ల పంచాయతీ పరిధి రాజంపల్లె సమీపంలో వెలసిన గొంద్రాలికొండ తిరుమలనాథస్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మవారు మహాసరస్వతి అలంకరణలో భక్తులకు సోమవారం దర్శనమిచ్చారు. అర్చకులు భవానీప్రసాద్, కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన నిర్వహించిన అనంతరం పట్టువస్త్రాలు, ఆభరణాలు, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

పుల్లలచెరువు: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు పలు ఆలయాల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మూల నక్షత్రం సందర్భంగా ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక అలంకరన చేశారు. ముటుకుల శ్రీరేణుక ఎల్లమ్మ దేవత, పుల్లలచెరువులోని బ్రహ్మం గారి ఆలయంలో, కనకదుర్గ ఆలయంలో అమ్మవారు సరస్వతిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.

గజ వాహనంపై అమ్మవారు

త్రిపురాంతకం: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక బాల సుందరి ఆలయంలో అమ్మవారిని కాలరాత్రి అలంకారంలో గజవాహనంపై సోమవారం ఊరేగించారు. దసరా నవరాత్రుల సందర్భంగా అమ్మవారు రోజూ ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. వాహన సేవలు వైభవంగా జరుగుతున్నాయి.

పెద్దదోర్నాల: జ్ఞానదీపాన్ని వెలిగించే విద్యాశక్తి అమ్మవారు సోమవారం సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మూల నక్షత్రం సందర్భంగా పలు దేవాలయాల్లో సామూహిక అక్షరభ్యాసాన్ని నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీమాత అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయంలో అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించారు.

దొనకొండ: దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా 8వ రోజు ఆనంద ఆశ్రమంలో జ్ఞాన సరస్వతీదేవిగా ఈశ్వరీమహాదేవి దర్శనమిచ్చారు. మణిబాబు శర్మ అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. సామూహిక మహామంగళ హారతులిచ్చారు. కనకదుర్గమ్మగా మంగళవారం దర్శనమివ్వనున్నట్లు భైరవానంద స్వామి తెలిపారు.




దొనకొండలో పూజలు చేస్తున్న భక్తులు



దర్శి: పోలేరమ్మ ఆలయంలో సామూహిక కుంకుమ పూజ



పెద్దదోర్నాల: సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు



దర్శి: జ్ఞాన సరస్వతీదేవిగా కనకదుర్గమ్మ